# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ పి.ఎస్. సంపత్
సంపత్ వీధి
కార్వేటినగరం - 517 582
చిత్తూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్
ఫోన్ నెం. 7794057615

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 12 /డి.నెం. 32 / 24, తేది. 11 -01-2024

ఆర్యా,

**విషయము** : 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ పి.ఎస్. సంపత్, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక** : శ్రీ పి.ఎస్. సంపత్, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 03-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ పి.ఎస్. సంపత్, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) కార్వేటినగరం మండలం, పాచిగుంట గ్రామం వద్ద మాకు పొలములు కలవు ఆ పొలముల ప్రక్క తారు రోడ్డుపై ఫోల్లు వాడటం జగిరియున్నది. అయితే గత 2 సంవత్సరాల క్రితం 11కె.వి. వేయుటకు కొత్త ఫోల్లు నాటడం జరిగినది. ఆ ఫోల్లు మా పొలం పక్క నాటుతూ ప్రక్క రైతు పొంలం వద్ద డైవర్షన్ వేరే వైపుకు మళ్లించ్ రోడ్డుకు అడ్డంగా తీసుకొని అటువైపు ఫోల్లు నాటడం చేశారు. దీనిపై అధికారులకు కూడా మేము మా అభ్యంతరము తెలియున్నాము. మా పొలం ప్రక్క వెళ్లే ఫోల్లు కూడా మార్చగలరని కోరియున్నాము. న్యాయం చేయగలరు.

జ) ఈ అంశము ప్రస్తుత ఎఆర్ఆర్ మరియు టారిఫ్ విచారణకు సంబంధము లేని అంశము. ఈ ఫిర్యాదు పరిష్కారమునకు సంబంధిత ఉన్నతాదికారులను సంప్రదించగలరు.

2) ఎపిఎస్‌పిడిసిఎల్ వారి గత 3 నెలల బిల్లులు సుమారు 50 పద్దులతో చక్కగా ప్రింట్ చేసి ఇవ్వడం జరుతున్నది.

పద్దుకు నేరుగా చార్జీలు కూడా తెలియచేస్తున్నారు. అయితే Min / Energy charges, Fixed Charges అంటూ రెండు పద్దులు ఎందుకు వ్రాసి డబ్బులను వసూలు చేస్తున్నారో నాకు తెలీడం లేదు. మేము వాడిన విద్యుత్‌కు మేము స్లాబురూపంలో చెల్లించేటపుడు Duty పేరిట, FPPCA (2021- ) పేరిట, FPPCA (2023-) పేరిట మరింత డబ్బు వసూలు చేయడం భావ్యంకాదు. అసలు మేము ఎపుడో సర్వీసులు తీసుకొని ఉంటే 2021, 2023 సం॥లు అని బిల్లులు కొత్తగా మీరు చార్జీలు వసూలు చేయడం ఉచితం కాదు. సమంజసం కాదు. రద్దు పరచవలసిందిగా కోరుతున్నాను.

జ) ఫిక్స్‌డ్ చార్జీలు అనునవి పంపిణీ నెట్‌వర్క్, ప్రసార వ్యవస్థ మరియు విద్యుదుత్పాదన కేంద్రాలకు చెల్లించు స్థిర చార్జీలలో కొంత భాగాన్ని రికవరీ చేసుకొనుటకు విధించడం జరుగుచున్నది.

- ఎలక్ట్రిసిటీ డ్యూటీ అనునది విద్యుత్ వినియోగముపై రాష్ట్ర ప్రభుత్వమునకు చెల్లించవలసిన సుంకము.
- ఎఫ్‌పిపిసిఏ (2021) అనునది ఆర్థిక సంవత్సరము 2021-22లో ఆమోదిత మరియు వాస్తవ విద్యుత్ కొనుగోలు ఖర్చు యొక్క వ్యత్యాసమును రికవరీ చేసుకొనుటకు విధించడం జరుగుచున్నది.
- ఎఫ్‌పిపిసిఏ (2023) అనునది ఆర్థిక సంవత్సరము 2023లో ఆమోదిత మరియు వాస్తవ విద్యుత్ కొనుగోలు ఖర్చులో వ్యత్యామును 40 పైసల వరకు రికవరీ కొరకు విధించడం జరుగుచున్నది.
- ట్రూ అప్ చార్జీలు అనునవి ఆర్థిక సంవత్సరము 2014-15 నుండి 2018-19 వరకు పంపిణీ ఖర్చు ( నిర్వహణ ఖర్చు, తరుగుదల, మూలధన ప్రతిఫలము తదితరాలు) యొక్క ఆమోదిత మరియు వాస్తవముల వ్యత్యాసము యొక్క రికవరీ కొరకు విధించడం జరుగుచున్నది.

Energy charges అనునవి విద్యుత్ వాడకమునకు విధించు చార్జీలు.

గృహ వినియోగ కేటగిరికి కనీస చార్జీలు లేవు,

పైన తెలిపిన చార్జీలు గౌరవ కమీషన్ వారి ఉత్తర్వులు మరియు ప్రభుత్వ చట్టముల ప్రకారము విధించడం జరుగుచున్నది.

వినియోగదారుల ఒప్పంద పత్రములో కమీషన్ వారి ఆమోదముతో నిర్ణయింపబడు సర్ చార్జీలు, ఎనర్జీ చార్జీలు మరయు ఇతర చార్జీలు ఒప్పంద తేదీ నుంచి చెల్లించుటకు బద్దుడనై ఉంటానను నిబంధన ఉన్నది.

పైన తెలిపిన కారణాల వలన FPPCA (2021), FPPCA (2023) రద్దు పరచవలెనను అభ్యంతరదారు వాదన సమర్థనీయం కాదు.

3)	నా అభ్యంతరములు తెలియచేయడానికి పుత్తూరు డి.ఇ. కార్యాలయములో 29-01-2024 తేదీన 5 నిమిషములు సమయం కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

జ)	ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్సి వెబ్సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్హిల్స్, హైదరాబాదు**

DESPATCH
11/01